

# నేడు బల్లికురవలో మంత్రి గొట్టిపాటి పర్యటన

**బల్లికురవ,పెన్ పవర్ జులై 1**

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 9:00 గంటలకు బల్లికురవ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెన్ పవర్
ప్రకాశం

# కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేయాలి

**- రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

క్షేత్ర స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిజమైన కౌలు రైతులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు సిసిఆర్ సి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్ల తో వర్చువల్ గా సమావేశమై సిసిఆర్సి కార్డుల జారీ, మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్స్, హౌసింగ్ ఫర్ ఆల్ లో భాగంగా ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, కొత్త ఇంటిపట్టాల కోసం దరఖాస్తుల పరిశీలన, జిఓఎంఎస్ నెంబర్ 30 ప్రకారం రేగులరైజేషణ్, రీ సర్వే ప్రక్రియ, రేషన్ షాపుల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 46,015 మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు లక్ష్యం కాగ, ఇప్పటి వరకు 11,579 మంది కౌలు రైతులకు సిసిఆర్ సి కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యం మేరకు నిజమైన కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరుకు చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



అర్హులైన లబ్దిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయుటకు అవసరమైన స్థల సేకరణకు సంబంధించి ప్రస్తుతం ఉన్న లే అవుట్స్ లో అందుబాటులో ఖాళీగా ఉన్న ప్లాట్స్ వివరాలు సమగ్రంగా పరిశీలన చేసి తక్షణం నివేదిక పంపాలని సూచించారు. కోర్టు కేసుల వలె రెవెన్యూ కేసులు కూడా ఆన్ లైన్ లో చూసుకునేందుకు వీలుగా ప్రతి రెవెన్యూ కేసు వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, ఇప్పటికే చాలా వరకు రెవెన్యూ కేసులను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని, మిగిలిన రెవెన్యూ కేసులు కూడా ఆన్ లైన్ లో ఆప్ లోడ్ చేయుటకు సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబంధించి పెండింగ్ లో వున్న ఈకేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్ల ను ఆదేశించారు. జి.ఓ ఎంఎస్ 30 ప్రకారం రేగులరైజేషణ్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యు అధికారులను ఆదేశించారు. 22ఏ డాటెడ్ ల్యాండ్, భూమి అప్పగింత, అసైన్ మెంట్ ల్యాండ్ లకు సంబంధించి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వృద్ధులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే రేషన్ కార్డు దారులందరికీ రేషన్ షాపుల ద్వారా రేషన్ అందించే కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్.డి.సి లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్ఓ పద్మశ్రీ, డిఎం సివిల్ సప్లైస్ వరలక్ష్మి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యు డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలోనూ

# మెరుగైన సంక్షేమం

**- 62.39 లక్షల మంది ఫించన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు**

**- పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం**

**- అభివృద్ధి, సంక్షేమానికి పర్యాయపదం కూటమి ప్రభుత్వం - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు కూటమి ప్రభుత్వం మెరుగైన సంక్షేమం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత 5 ఏళ్ళు జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆర్థికంగా పీల్చిపిప్పి చేసి వైసీపీ నాయకులు వ్యక్తిగత ఆస్తులను పెంచుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోటు లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలన దక్షతతో ఒక్కొక్కటిగా ఎన్నికల్లో హామీఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. 62.39 లక్షల మంది ఫించన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ. 2,695 కోట్లు ఇస్తున్నామని, పేద పిల్లల చదువుల కోసం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, జగన్ రెడ్డి అమ్మఒడి పేరుతో ఇద్దరు బిడ్డలకు రూ 30 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క బిడ్డకు రూ. 13000 ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఎంత మంది బిడ్డలు ఉంటే అంతమందికి రూ.13 వేల రూపాయలు తల్లుల అకౌంట్ లో వేసిందని అన్నారు. అందుకనే జగన్ రెడ్డిది తల్లికి మోసం పథకం, కూటమి ప్రభుత్వానిది తల్లికి వందనం పథకం అని ఎద్దేవ చేశారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, త్వరలో అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం తన వాటా జమ చేసిన వెంటనే రూ. 20 వేలు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తూ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# కాలువ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, జూలై 1**

పట్టణ పరిధిలోని ఆనందపురం గ్రామంలో మంగళవారం ఉదయం మోపాడు ఆయకట్టు పరిధిలోని పల్లె వాగు లో పూడికతీత కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మోపాడు చెరువు ఆయకట్టు పొలాలకు చెరువు నుంచి నుంచి కాలువల ద్వారా పొలాలు నీరు చేరేందుకు కాలువల్లో పూడిక తీసి, రైతుల పంట పొలాలకు నీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.మోపాడు, మాచవరం ఆయకట్టు పరిధిలోని 7 పంట కాలువల్లో పూడిక తీయడం కోసం 43 లక్షలు రూపాయల నిధులను కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.కూటమి ప్రభుత్వంలో రైతుల పంటకు పెట్టుబడి సాయం కింద త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20,000 రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా జేసీబీ తో పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వి ఆర్ కోట సప్లై ఛానల్ అధ్యక్షుడు తల్లపనేని రవీంద్రబాబు, కంద్రా మాల్యాద్రి, పార్టీ నాయకులు తల్లపనేని మురళి, దామా మాధవరావు, రావుల నారాయణ, వడ్డెళ్ళ వెంకట్రావు మందలపు కోటేశ్వరరావు, మాదాల రవి తోకల మాల్యాద్రి, రావుల రవి, సూర్య వినోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

## గిద్దలూరు పట్టణంలోని 7వ వార్డులో పెన్షన్లు పంపిణి చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

సంక్షోభంలోనూ ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా ఒకటవ తేదీనే నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గిద్దలూరు పట్టణంలోని 7వ వార్డులోని, కొంగలవీడు రొడ్డులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికీ తిరిగి, లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశారని, రూ.1000/- పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000/- పెంచిన ఘనత చంద్రబాబు గారిదేనని, ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఇది పేదల ప్రభుత్వం, పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, , మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# పంటల బీమా చెల్లించండి

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సూచనలు.**

**ఏవో షేక్ .మహమ్మద్**




**పెన్ పవర్, కంభం జూలై 1**

రైతులు సాగు చేస్తున్న పంటలకు త్వరగా బీమా చెల్లించాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు. మంగళవారం కంభం మండలంలోని లింగాపురం ఎర్రబాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి .మహమ్మద్ మాట్లాడుతూ పంటల బీమా గురించి, వివిధ పంటలకు చెల్లించవలసినా ప్రీమియం, జులై 31 లోపు చెల్లించాలని తెలిపారు.అలాగే వివిధ రకాల విత్తన శుద్ధి గురించి వివరించారు, డ్రోన్స్ 80% రాయితీ తో ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు .గ్రామం లోని ప్రత్తి పంటను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు హర్షవర్ధిని మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పొదిలిలో దేశం నాయకులు షాహిద్‌కు సతి వియోగం



**పొదిలి, పెన్ పవర్, జూలై 1**

పొదిలిలో దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు షేక్ షాహిద్ కు సతీ వియోగం కలిగింది ఆయన భార్య షేక్ హసీనాబీ అనారోగ్యంతో ఒంగోలులో చికిత్స పొందుతూ మంగళవారం నాడు మరణించారు ఆమె మృతదేహాన్ని పొదిలిలో నీ షాహిద్ స్వగృహంలో ప్రజల సందర్శన కోసం ఉంచారు ఈ సమాచారం తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పొదిలికి విచ్చేసి హసీనాబీ పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళు లర్పించారు అలాగే షాహిద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, ఆర్యవైశ్య సంఘం నాయకులు సామి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నగర మేయర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 01**

ఒంగోలు నగర కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన కేకును ఒంగోలు శాసనసభలు దామచర్ల జనార్దన్ రావు కట్ చేసి మేయర్ కు తినిపించారు. ఆమెకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులోని ముగ్గురు నిందితులు అరెస్టు

**తాటిచెర్ల మోటు లోని ఒక హోటల్లో అత్యాచారాన్ని గురైన మైనర్ బాలిక.**

**తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మార్కాపురం డిఎస్పి నాగరాజు.**

**ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు.**




**కొమరోలు పెన్ పవర్ జూలై 1**

మైనర్ బాలికకు మద్యం తాగించి ఆ తరువాత అత్యాచారం చేసిన కేసులోని ముగ్గురు నింతులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లుగా మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు వెల్లడించారు. డీఎస్పీ నాగరాజు వెల్లడించిన వివరాల మేరకు కొమరోలు మండలం తాటిచెర్ల మోటులో వైఎస్ఆర్ కడప జిల్లా కలుసుకోవడం మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన కానేచంద్రశేఖర్ అనే యువకుడు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నిర్వహిస్తున్నాడుకాగా గిద్దలూరులో నివాసం ఉంటున్న కనపాటి స్రవంతి కి సమీపబంధువైన కుమారి అనే మహిళ స్రవంతి 11 ఏళ్ల కూతురుకు మాయ మాటలు చెప్పి జూన్ 26వ తేదీన తన వెంట తీసుకెళ్లి తాటిచర్ల మోటులో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్న చంద్రశేఖర్కు అప్పగించింది. చచంద్రశేఖర్కు, కుమారికి వివాహేతర సంబంధం ఉన్నట్లుగా గుర్తించామన్నారు తాటిచెర్ల మోటు లోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో జూన్ 27వ తేదీ రాత్రి మైనర్ బాలికకు మద్యం తాగించి చంద్రశేఖర్ మైనర్ బాలికపై తన మిత్రుడు బాలుడు సహకారంతో అత్యాచారం చేశాడు. మైనర్ బాలిక తల్లి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అత్యాచారాన్ని గురైన బాలికను వైద్య ప్రజలకు పరీక్షలకు తరలించామని డిఎస్పి తెలిపారు. ఆ కేసులోని ప్రధాన నిందితుడు కానే చంద్రశేఖర్ తో పాటు అతనికి సహకరించిన బాలుడు, కుమారిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు మైనర్ బాలికపై అత్యాచారం చేసిన చంద్రశేఖర్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా, అతనికి సహకరించిన బాలుడు, కుమారీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని డిఎస్పీ వెల్లడించారు. మైనర్ బాలికపై అత్యాచారం కేసులోని ముగ్గురు నింతులను పాత్రికేయుల ముందు ప్రవేశపెట్టారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు సీఐ జే రామకోటయ్య, కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్‌ను కలసిన విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, జులై 1**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పివిఎన్ మాధవ్ ను బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు మంగళవారం నాడు విజయవాడలో జరిగిన మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె హాజరయ్యారు ఈ సందర్భంగా మాధవ్ కలసిన విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలియజేశారు మాధవ్ నేతృత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని విజయలక్ష్మి వ్యక్తం చేశారు.

# మధ్యాహ్నం భోజనం పథకం మెనూను అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**

**- గార్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్దిపాడు మండలం, గార్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రభుత్వం ఇటీవల సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు కదా, సన్న బియ్యంతో భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే మెనూ మార్చిన తరువాత ఇప్పుడు బాగా వుందని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కచ్చితంగా వారానికి ఒకసారి మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తహసీల్దార్ ను, ఎంపిడిఓ లను ఆదేశించారు. పాఠశాలలో ఈ సంవత్సరం, ఎన్రోల్మెంట్ ఎలా ఉంది, ఎ క్లాస్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచితంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనంను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం గార్లపాడు గ్రామంలోని రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్ ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డుదారులు వున్నారు , ఎంత రేషన్ సరఫరా చేసారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ కచ్చితంగా జరగాలన్నారు. అలాగే వృద్దులకు, దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే రేషన్ అందించే కార్యక్రమం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు

**- జిల్లా కలెక్టర్**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలో గల పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి పొగాకు రైతులు, మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ, ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేశారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన బేళ్లను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పది ఎకరాల్లో పొగాకు సాగు చేపట్టడం జరిగిందని, ఎకరాకు 10 నుండి 12 క్వింటాళ్ల పంట దిగుబడి వచ్చిందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆదుకోవాల్సిన అవసరం వుందని నాగులుప్పలపాడు మండలం, ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రైతు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకును మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రైతులకు తెలియచేశారు.

# యశస్విని వైద్యశాలలో అత్యవసర వైద్య సేవలు

**డాక్టర్ షర్మిల పట్ల ప్రతి ఒక్కరికి అపార నమ్మకం.**

**మహిళల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యత .**

**పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా .**

**అత్యవసర చికిత్సలు అందుబాటులో.**

**పెన్ పవర్, కంభం జూలై 1**

యశస్విని వైద్య శాలలో అత్యవసర వైద్య చికిత్స అందించడంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. వైద్య సేవలు అందించి మంచి గుర్తింపు పొందిన డాక్టర్ షర్మిల పట్ల మహిళలకు పేద మధ్యతరగతి అపార నమ్మకం ఏర్పడింది. మహిళలకు అరుదైన శస్త్ర చికిత్సలు అందించడంలో పై చేయిగా ఉన్నది . ఇటీవల మహిళకు గర్భసంచి గడ్డను తొలగించి పెద్ద ప్రాణాపాయం నుంచి కాపాడారు. అలాగే ఓ మహిళకు ప్రెగ్నెన్సీలో ప్రమాదకర ప్రాబ్లం ఉంటే ఏక్టోఫిక్ ప్రెగ్నెన్సీ చేసి ఆ మహిళను కాపాడారు. ఆ కుటుంబ సభ్యులు ఆ వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . కామెర్ల వ్యాధి, విష జ్వరాలు కూడా నయం చేయగలుగుతున్నారు.వైద్యశాల వచ్చిన తర్వాత ఇతర ప్రాంతాలకు ఉరుకులు పరుగులతో వెళ్లాల్సి న పని లేదు . యశస్విని హాస్పిటల్ అయినప్పటికీ మహిళా డాక్టర్ షర్మిల చూపిస్తున్న ప్రేమ అనురాగాలు మహిళలకు ఒక మంచి నమ్మకం ఏర్పడుతుంది. స్త్రీల వ్యాధులు ఎంతటి సమస్య అయినా పరిష్కారం చేస్తుంది. కంభం యశస్విని హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ షర్మిల స్త్రీల వ్యాధుల నిపుణులు, గర్భిణీ స్త్రీలకు సిజరిన్ లేకుండానే కాన్పులు చేస్తున్నది .ఆ వైద్యశాలకు మహిళలు ప్రత్యేక ఆదరణ చూపుతున్నారు . మంచి వైద్యులు వచ్చారన్న పేరు అ వైద్య శాలకు ఉన్నది. ప్రైవేట్ వైద్యశాల అయినప్పటికీ తక్కువ ఖర్చుతోనే వైద్యం చేస్తున్నారు. ప్రవేట్ హాస్పిటల్ అయినప్పటికీ రోగుల పట్ల చూపిస్తున్న ప్రేమ ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేమని కొందరు మహిళలు తెలిపారు . వైద్య సేవలు అందిస్తున్న హాస్పటల్ పై మంచి అభిప్రాయం ఏర్పడింది . వైద్యశాలలో ఇంకా నిపుణులైన వైద్యులు పనిచేస్తున్నారు . సాధారణ కాన్పులకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. పరిస్థితిని బట్టి అవసరపడితే సిజరిన్ చేయడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు. ఈ ప్రాంత వాసులను దృష్టిలో ఉంచుకొని అనేక వ్యాధులను పరీక్షించేందుకు మా వైద్యశాల అందుబాటులో ఉంటుంది అన్నారు. కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు ,ప్రాంతాల నుండి వైద్యం కోసం ఎంతోమంది వస్తున్నారన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఇలాంటి వైద్యశాల ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్నారు. చాలామందికి తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు.డాక్టర్ షర్మిల భర్త దండు విద్యాసాగర్ పేద రోగుల పట్ల ఆప్యాయతను చూపించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి వైద్యశాలను మహిళలు అధికంగా సందర్శించడం గొప్ప గర్వకారణం గా ఉందన్నారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి అందిస్తున్న సేవలు మరువలేనిదని రోగులు సైతం పేర్కొంటున్నారు.





# అతిసారను అశ్రద్ధ చేయొద్దు

**డా.సాయి శిశిర్ - లిటిల్ స్టార్స్ హాస్పిటల్**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

డా.బిదాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా లిటిల్ స్టార్స్ హాస్పిటల్ లో డా.సాయి శిశిర జే.వి.నారాయణ, కీ.శే .డా.బిదాన్ చంద్ర రాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భాని పురస్కరించుకొని డా.సాయి శిశిర్ సీజనల్ వ్యాధుల గురించి మాట్లాడుతూ, సాధారణంగా సీజన్ మారినప్పుడల్లా జ్వరం, దగ్గు, జలుబు వంటి రోగాలు వస్తుంటాయన్నారు. అయితే వేసవి కాలం ముగిసి అందులోనూ రోహిణీకార్తె దాటిన తర్వాత వర్షాకాలం సీజన్ మొదలైందని. గత కొన్ని రోజులుగా అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయని. ఈ క్రమంలో వాతావరణంలో మార్పులు, తాగునీరు కలుషితం కావటం, ఇతర వైరస్‌లు గాలి ద్వారా వ్యాపించటం, ఈగలు, దోమలు వంటివి సైతం విజృంభిస్తుండటం ఇప్పుడు వ్యాధి కారకాలుగా మారుతున్నాయన్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఈ సీజన్‌లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే చాలా జాగ్రత్తగా ఉండటం ఎంతో అవసరం అన్నారు. ఆరోగ్యపరమైన విషయాలపట్ల అప్రమత్తంగా ఉంటూ డాక్టర్ల సూచనలు ,సలహాలు పాటించటం ద్వారా మెరుగైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు. పిల్లఅతిసార మొదలైనప్పుడే జాగ్రత్తలు తీసుకుంటే త్వరగా తగ్గుతుందన్నారు. మూడు రోజులు దాటితే కాస్త ఇబ్బందికరం అని, అందువల్ల ప్రతిఒక్కరూ వ్యాధి సోకిన వెంటనే సంబంధిత డాక్టరును సంప్రదించి వైద్య చికిత్సలు పొందితే త్వరగా నయం అవుతుందన్నారు. పరిశుభ్రత పాటించటం, పౌష్టికాహారం తీసుకోవటం, శారీరక శ్రమను పెంచుకోవటం కూడా ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ

**- అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యం**

**- ఇసుకదర్శి లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూలై 01**

కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందించారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు ప్రముఖ విక్రమ్ నారాయణతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. కొద్దిసేపు వారితో ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూపేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వృద్ధులకు ఎన్టీఆర్ పెన్షన్లు భరోసాగా నిలుస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్స్ ను కూడా కలిపి అందజేశామని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

# కామ పిశాచిని అరెస్టు చేసిన పోలీసులు

**సహకరించిన మరి ఇద్దరిని కుడా అరెస్టు మొత్తం**

**అత్యాచార ఘటనలో ముగ్గురు అరెస్టు**

**ముద్దాయి లను పాత్రికేయుల ముందు ప్రదర్శించిన డి వై ఎస్పీ యూ నాగరాజు**




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటనలో మంగళవారం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు డీఎస్పీ నాగరాజు మంగళవారం గిద్దలూరు రూరల్ సిఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియాకు మీడియా సమావేశంలో తెలిపారు అత్యాచారానికి సహకరించిన వారిలో మహిళ కూడా ఉందని డీఎస్పీ తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, అత్యాచారం చేసిన ఓ వ్యక్తిపై పోక్సో కేసు నమోదు డి వై ఎస్పీ వెల్లడించారు. ముద్దాయిల శిక్ష పదేవిధంగా చర్యలు చేపట్టామన్నారు. పాత్రికేయుల సమావేశం లో డి ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం కడప జిల్లా కలసపాడు మండలం గోపవరం పల్లికి చెందిన కానే .చంద్రశేఖర నాయుడు జీవనభృతి కోసం ప్రకాశం జిల్లా కోమరోలు మండలం తాటిచెర్ల మోటు వద్ద పునీత్ భోజన హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. చంద్రశేఖర్ నాయుడికి కలసపాడులోనే కేతు కుమారి అనే యువతితో పరిచయమై సంభంధం కూడా ఏర్పరసుకున్నారు. అయితే కేతు కుమారి తన భర్తతో విబేధించి గిద్దలూరు కు వచ్చి ప్రీతి హోటల్ లో పనిచేసుకుంటూ సమయం దొరికినప్పుడల్లా తాటిచెర్ల మోటు కు వెళ్లి చంద్రశేఖతో పునీత్ భోజన హోటల్ లో కలుసుకునేది. కానీ చంద్రశేఖర్ కు కామపిచాచి పట్టి కన్నుమిన్ను కానుక తంపరిచయస్తురాలు తో కేతు కుమారి తో తనకు చిన్న వయసు పిల్లల తో కలవాలని ఉంది. డబ్బు ఇస్తాను ఎవరినైనా తీసుకు రమ్మని కోరతాడు . ఈ నేపథ్యంలో కేతుకుమారి తన దూరపుబంధువు తో చాలదగ్గరిగా ఉన్నట్లు నటిస్తూ ఆమె పిల్లల తో చనువుగా మాట్లాడుతూ , వారిలో ఒకరిని ఎట్లాగైన చంద్రశేఖర్ వద్దకు తీసుకెళ్లాలని పథకం రచించింది కేతు కుమారి, ఈవిషయం చంద్రశేఖర్ వివరించింది. అందుకు సమ్మతించిన చంద్రశేఖర్ జూన్ 26 రాత్రి కేతు కుమారి మాటమేరకు గిద్దలూరు కు వచ్చాడు. కేతుకుమారి బాలిక ఇంటివాద్దకు వెళ్లి తాను బయటికి వెల్లుతున్నానని తాళం కావాలని తీసుకొని , అదేసమయం లో బాలికను తల్లికి తెలీకుండా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వేచిఉన్న చంద్రశేఖర్ వద్దకు తీసుకెళ్లింది. దాంతో చంద్రశేఖర్ తన మోటారు సైకిల్ పై మోటు వద్ద నున్న పునీత్ హోటల్ వెళ్లారు. అప్పటికే చంద్రశేఖర్ మూఢమనసు .బాలుడు అనే స్నేహితునిద్వారా 6 బీర్ బాటిల్స్ తెప్పించాడు . ముగ్గురు పునీత్ హోటల్ లో బీర్ త్రాగుతూ చంద్రశేఖర్, కేతుకుమారి లు వెంటతీసుకెళ్లిన బాలికకు కూడా కూల్డ్రింక్స్ లో బీరు కలిపి త్రాపించారు . ఏ మత్తు మందు అలవాటు లేని బాలిక స్పృహ కోల్పోయింది. దాంతో కంమాంధుడు అయిన చంద్రశేఖర్ మైనర్ బాలిక ను అత్యాచారం చేశారు. ఈ సమయంలో కేతుకుమారి మూఢమనసు బాలుడులు చంద్రశేఖర్ కు సకరించారు. ఇంతసేపటికీ కూతురు ఇంటికి రాకపోవడం తో బాలిక తల్లి బాలికకోసం వెతుకుతూ తాటిచెర్ల మోటూ కు వెళ్ళింది. కూతురు స్పృహ కోల్పోయి ఉండటం గమనించి న తల్లి చంద్ర శేఖర్ చొక్కా పట్టుకుని నిల దీసింది. దాంతో అత్యాచారానికి పాల్పడిన చంద్రశేఖర్ బాలిక తల్లీ ని బెదిరించసాగాడు . తనకు రాజకీయ పలుకు బడి మెండుగాఉండని తాను తలుచు కుంటే మిమ్మల్ని ఏమైనా చేస్తానని తన మామ కోమరోలు జెడ్పిటిసి అన్ని చెప్పి బెదిరించాడు. దాంతో భయకంపితురాలైన బాలిక తల్లి వాడిని ఏమన లేక తన బాలికను తన వెంట తీసుకొచ్చింది పోలీసులకు చెపితే మిమ్మల్ని ఛాంపిస్తానని బెదిరింపులు మొదలయ్యాయి. దాంతో బాలిక తల్లి కొంత మోనం దాల్చి మాధనపడుతూ , ఇటువంటి ది ఇతరులకు జరకూడ దనే ధైర్యం తెచ్చుకున్న తల్లి ఎట్టకేలకు పోలీసులకు పిర్యాదు చేసింది. దాంతో పోలీసులు డీఎస్పీ నాగరాజు , రూరల్ సిఐ రామ కోటయ్య ల ఆద్వర్యంలో కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తు చేసి కేసు కూపీ లాగారు. అసలు నిందితులను పట్టుకుని చట్టం ముందు నిలబెట్టారు. చంద్రశేఖరు , అతనికి సహకరించిన కేతుకుమారిని, బాలుడు లను ఎట్టకేలకు అరెస్టు చేశారు. నిందితులను విలేఖరుల ముందు ప్రదర్శించారు. పాశవికంగా ప్రవర్తించిన వారి కి కఠిన శిక్ష పడేలా గట్టి చర్యలు తీసుకుంటామని డివై ఎస్పీ నాగరాజు తెలిపాంరు. ఈ సమావేశం లో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, కోమరోలు ఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం లో యుడిసి జాకీర్ హుస్సేన్ కు ఆగష్టు న9 న జాతీయస్థాయిలో కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సమ్మె చేస్తున్నట్టు మంగళవారం సమ్మె నోటీసు ను సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గిద్దలూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణకుమారి మున్నా మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేయడానికి సరిపడ నిధులు బడ్జెట్లో కేటాయించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడి వర్కర్కు పెన్షన్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 9వ తేదీన గిద్దలూరు ప్రాజెక్టులో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు అందరూ సమ్మె చేస్తున్నామని అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ, రత్నమ్మ, సారమ్మ, వెంకట్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# మండల సమావేశం రెండవసారి కోరం లేక వాయిదా




**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూలై 2**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించాల్సిన సర్వసభ్య మండల సమావేశం మరోసారి కోరం లేక వాయిదా పడింది. ఇప్పటికే ఇదే సమావేశం సోమవారం కోరం రాక వాయిదా పడినట్లు యంపీడీఓ బ్రహ్మయ్య తెలిపారు రెండవసారి కూడా కొంతమంది సభ్యులు మాత్రమే హాజరైనందున సర్వ సభ్య సమావేశం నకు మెజార్టీ సభ్యులు హాజరు కాకపోవడంతో కనీస కోరం పూర్తికాలేదని ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.సభకు సంబంధిత ప్రజా ప్రతినిధులు కొంత మంది మాత్రమే హాజరుకావడం,మిగతా వారు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ హాజరు కాకపోవడం గమనార్హం సమావేశంలో పలు గ్రామాల అభివృద్ధి పనులు, పథకాల అమలు, ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సి ఉండగా వాయిదా పడడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి మరికొంత ఆలస్యం తలెత్తనుంది. తదుపరి తేదీని నిర్ణయించి తెలియజేస్తామని ఎంపిడిఓ ఎల్ బ్రహ్మయ్య తెలిపారు.

# జిల్లా పోలీస్ శాఖకు హై-టెక్ డ్రోనులు, బ్రీత్ ఎనలైజర్ అందజేత










**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ ఇతర పోలీసింగ్ అవసరాల కోసం నాగులుప్పలపాడు పియస్ పరిధిలోని ఈదుమూడి గ్రామానికి చెందిన కూనం వీరభద్ర రావు, కూనం పూర్ణ చంద్రరావు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కి అడ్వాన్స్డ్ టెక్నాలజీతో కూడిన డ్రోన్ ను అందజేశారు. ఆ బహుకరించబడిన డ్రోన్ ను నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అందజేశారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారనే ఆవేదనతో నాగులుప్పలపాడు మండలం, బి. నిడమానూరు గ్రామానికి చెందిన మారెళ్ళ శ్రీనివాసరావు అనే వ్యక్తి బ్రీత్ ఎనలైజర్ జిల్లా ఎస్పీకి అందజేశారు. ఆ బహుకరించబడిన బ్రీత్ ఎనలైజర్ ను యన్ జి పాడు పోలీస్ స్టేషన్ కు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తాన, సిబ్బంది, సంబంధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పై జే ఎస్ సీ జరపాలి

**- కలెక్టర్‌కు ఏపీజిఈఏ వినతి**



కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో ఏడాది కాలం పూర్తి చేసుకున్న కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర కుమార్, సహ అధ్యక్షులు మసూద్ అలీ,టౌన్ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, యేసురత్నం శ్రీనివాసరావు, చెంచారావు, వంశీ, మల్లేశ్వరరావు మహిళా విభాగం నుంచి అధ్యక్షురాలు డాక్టర్ రజిత మానస, వనజ, ప్రసన్న , ప్రణతి, సుమతి, సరస్వతి, ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు శాఖా గ్రంథాలయమునకు కోలాటం కర్రలు చెస్ బోర్డ్ బహుకరణ



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్ట్ 1**

గిద్దలూరు పురపాలక సంఘ పరిధిలోని శాఖా గ్రంథాలయ మునకు మంగళవారం నాడు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారులు డి. వెంకటేశ్వర్లు బాల బాలికలు ఆడుకు నేందుకు కోలాటం కర్రలు చెస్ బోర్డ్ ,ఇతర అట వస్తువులను గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గ్రంథాలయ అభివృద్ధి అధ్యక్షులు బి.రామిరెడ్డి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ట్రెజరర్ పి వెంకట్రామిరెడ్డి కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి ఓబులేష్ విశ్రాంత అధ్యాపకులు ఎస్ సుబ్బారెడ్డి విశ్రాంత పంచాయతీ సెక్రెటరీ డి నారాయణ రెడ్డి శ్రీనివాసులు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన ఎస్ఐలు





**మార్టూరు, పెన్ పవర్ జూలై 01**

పర్చూరు,కారంచేడు ఎస్ఐ లు గా బాధ్యతలు స్వీకరించిన జేవీ చౌదరి, ఖాదర్ బాషా లు మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ డాక్టర్స్ దినోత్సవం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 1**

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఘనంగా మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యశాల సిబ్బంది హాస్పిటల్ లో ఉన్నటువంటి డాక్టర్స్ ని ఘనంగా దుశాలతో సత్కరించారు డాక్టర్లు చేస్తున్నటువంటి సేవల్ని వెలకట్టలేమని ఆ సేవలకి సంతృప్తి పొంది ఇంకా విరివిరిగా సమాజ సేవ చేయాలని పలువురు సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గైనకాలజీ డాక్టర్ గారు డాక్టర్ జి ఆంజనేయులు గారు డాక్టర్ ఎం సి హెచ్ కాజరయ్య గారు ఈ ఎన్ టి డాక్టర్ గారు డాక్టర్ గారు మౌనిక గారు కంటి డాక్టర్ గారు డాక్టర్ నాగమహేశ్వర్ గారు ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ వైద్య సంజీవ్ గారు డాక్టర్ లావణ్య గారు పాల్గొన్నారు వీరిని హాస్పటల్ సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో హెడ్నెస్ అలేఖ్య గారు ఫామ్సిస్ట్ పిచ్చి రెడ్డి గారు ఆరోగ్య మిత్రలు సంఘటి మణికుమార్ చంద్రశేఖర్ తదిరులు సిబ్బంది పాల్గొని డాక్టర్స్నుని డాక్టర్స్ డే ని ఘనంగా నిర్వహించారు.

# ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి

## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్ -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

రాష్ట్రంలో నూతన ప్రజా పంపిణీ సరుకుల వ్యవస్థలో భాగంగా రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు అందజేసే విధానం సులభతరంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. గిద్దలూరు పట్టణం, 7వ వార్డులోని కొంగలవీడు రోడ్డులో రేషన్ షాపును గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, రేషన్ షాపుల ద్వారా పంపిణి చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, గత ప్రభుత్వంలో ఆటోల ద్వారా రేషన్ పంపిణీ వలన పలువురికి ఆ వాహనాలు ఎప్పుడు వస్తాయో తెలియక, పనులు మానుకొని మరి వేచి చూసినా రేషన్ తీసుకోలేని పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేద ప్రజలకు రేషన్ పంపిణీ సక్రమంగా ప్రతీ ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో రేషన్ పంపిణి డీలర్ షాపుల ద్వారా అయితే ఉదయం నుండి సాయంత్రం వరకు తమకు వీలు కుదిరినప్పుడు షాపు వద్దకెళ్లి రేషన్ సరుకులు తీసుకోవడం సులభమైన విధానమని ప్రజల



అభిప్రాయం మేరకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారునాటి వైకాపా అక్రమ పాలన నేడు లేదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అన్నారు. నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని చేసి మాట నిలబెట్టుకోవటమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెంక్షను ఒకే మారు రూ 1000/ లు పెంచి ఒక్తవ తేదే పంపిణీ చేసిన ఘనత ఏ పి దే నన్నారు, ఆగస్టు 15 నుండి



మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించనున్నారసన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణ, స్థానిక కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి, బిల్లా రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, మరియు పట్టణ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# సామాజిక వర్గాల సంస్కృతి ప్రతిబింబించేలా గిరిజన భవనం

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01**

ఒంగోలు నగరంలోని గిరిజన భవనమును ఆయా సామాజిక వర్గాల సంస్కృతి ప్రతిబింబించేలా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మంగళవారం ఆమె ఈ భవనాన్ని సందర్శించారు. ప్రాంగణం మొత్తం కలియతిరిగి ఇందులోని వసతులను పరిశీలించారు. వాటి స్థితిగతులను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. మునిసిపాలిటీ నుంచి నీటి కనెక్షన్ కావాల్సి ఉన్నదని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, భవనములో ఏసీలు, ఇతర ఫర్నిచర్ అవసరం ఉన్నదని చెప్పారు. అదేవిధంగా భవనం వెనక వైపునకు జీజీహెచ్ ( రిమ్స్ ) ప్రాంగణంలో నుంచి ప్రవేశించేలా ఒక గేటును కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలను కలెక్టరుకు అందించారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఉన్నదని, ఈలోగా ఈ భవనాన్ని ఆధునీకరించి అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూర్చిన తరువాత ప్రైవేటు కార్యక్రమాలకు కూడా ఈ భవనాన్ని అద్దెకు ఇవ్వడం ద్వారా నిర్వహణకు అవసరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారిని కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జి.జోసఫ్ కుమార్, గనుల శాఖ డి.డి. రాజశేఖర్, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, మునిసిపల్ ఇంజనీర్ ఐసయ్య, ఏపీఈడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, తహసీల్దార్ పిన్నిక మధుసూదన్ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

## పేదలకు ఆర్థిక భద్రత ఎన్టీఆర్ భరోసా పింఛన్ - ఎమ్మెల్యే దామచర్ల





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 01**

ఎన్టీఆర్ భరోసా పింఛన్లతోనే బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత లభిస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు అన్నారు. ఒంగోలు నగరంలోని 49వ డివిజన్ లో మంగళవారం నాడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను దామచర్ల జనార్ధన పంపిణీ చేశారు. 49వ డివిజన్ల లో పర్యటించిన ఆయన స్థానికులతో మాట్లాడి... కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అధికారంలోకి వచ్చిన తరువాత దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీని అమలు చేస్తూ... ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే దామచర్ల పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలు ఉన్న తల్లుల ఖాతాల్లో డబ్బును జమచేసిందని ఆయన తెలిపారు. దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారుల పింఛన్ల పంపిణీకి ఏడాదికి సుమారు రూ.34 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.

# కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన మండల వ్యవసాయాధికారి పి మధుబాబు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జులై 1**

కౌలుకు భూమి తీసుకొని సాగు చేసేటటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా గ్రామ రెవిన్యూ అధికారి దగ్గర కౌలు కార్డుకు అప్లై చేసుకొని కౌలు కార్డు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని నల్లమడుగుల మరియు కోవిలంపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం లో భాగంగా పంట సాగుదారు హక్కు పత్రం ( కౌలు కార్డులు ) పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అన్నదాత సుఖీభవ పథకానికి సంభందించి ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు మరియు పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలుగ, జనము, పిల్లి పెసర కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రం లోని అధికారులును సంప్రదించాలని, కౌలు పొలం తీసుకొని సాగు చేసేటటువంటి రైతులు కౌలు కార్డు తీసుకోవడం వలన కలుగు ప్రయోజనాలు అయిన పంట రుణము, ప్రభుత్వం వారు అందించే పంటల బీమా, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ శాఖ నుండి వచ్చేటటువంటి రాయితీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టముకు గల రాయితీలు, పొందుటకు తప్పనిసరిగా కౌలు



రైతులకు పంట సాగు హక్కు పత్రం ఉండవలెనని, పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వడం వలన భూమి యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. కౌలు రైతులకు పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని, దేవాదాయ భూములకు కూడా పంట సాగు హక్కు పత్రాలు ఇవ్వవచ్చునని మండలంలోని కౌలుకు సాగు చేసేటటువంటి రైతులందరూ



మీ గ్రామ రెవిన్యూ అధికారి లేదా రైతు సేవా కేంద్రం లోని గ్రామ వ్యవసాయమరియు ఉద్యాన సహాయకులు సంప్రదించి పంట సాగు హక్కు పత్రం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు,వ్యవసాయ సహాయకులు కె. విజయభాస్కర్, వి. హరీష్ ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ -భీమా యోజన పథకం

## రైతులే స్వతహాగా ప్రీమియం చెల్లించాలి





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్ట్ 1**

గిద్దలూరు మండలం లో కృష్ణంశెట్టి పల్లె, దిగువమెట్ట తాండ గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో వరి, కంది, సజ్జ, నువ్వులు, మినుములు,పత్తి, ఎండు మిరప మొదలైన పంటలు పంటల భీమా పథకం కింద వర్తిస్థాయన్నారు .పంట భీమా కంది, సజ్జ, మినుములు, నువ్వులు,ఎండు మిరప, పత్తి పంటలు కి 31.జులై 2025 వరకు వరి పంట కి 15. ఆగస్టు.2025 వరకు గడువు తేదీ అని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకి ఎకరాకి రూ.860/-,కంది పంట కి ఎకరాకి రూ. 430/-, సజ్జ పంటకి ఎకరాకి రూ. 156/- మినుములు కి రూ.205/-, నువ్వులు కి రూ. 180/-,పత్తి పంటకి ఎకరాకి రూ.2100/- ఎండు మిరప కి ఎకరాకి రూ.4500/- ఎకరాకి కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు ఇస్తున్నారని, కావున కౌలు కార్డులు పొంది ప్రభుత్వం ద్వారా అందే ప్రయోజనాలు పొందాలని సూచించారు. భూసార పరీక్షల వలన కలిగే ఉపయోగాలు, పచ్చి రొట్టె పైరులు ,వాటి ఆవశ్యకత గురించి వివరించారు. డా. కే. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పశువుల భీమా కి ప్రతి ఒక్కరూ ఒక్కొక్క పశువుకి రూ.200/-కట్టి భీమా చేఇంచుకోవాలని తద్వారా ఏదైనా ప్రమాదం సంబవించి పశువులు చనిపోతే రూ. 30000/- వరకు భీమా వస్తుందన్నారు. డి.సాయి శ్వేత,ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా పండ్ల తోటలు, కూరగాయలు, పూలు మొదలైన అన్నిటికి సబ్సిడీ లు తెలియజేస్తూ ప్రస్తుతం డ్రిప్ 90% శాతం సబ్సిడీ పై, ఎస్సి ,ఎస్టీ రైతులకు 100% శాతం సబ్సిడీ పై అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి,గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు ఫాతిమ, మౌనిక , రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జులై 1**

మండల కేంద్రంలోని సిఎస్పురం ఉన్న గ్రంథాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఎస్ పురం గ్రంధపాలకుడు ఆళ్ళ భాస్కర్ రావు కోరారు. స్థానిక గ్రంథాలయం లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తాను వెలిగండ్ల గ్రంథాలయానికి రెగ్యులర్ గ్రంథ పాలకుడిగా ఉన్నాననీ సీఎస్ పురం, పామూరు మండలాలకు ఇంచార్జ బాధ్యతలు నిర్వహించ వలసి రావడం తో మంగళవారం, శనివారం రెండురోజులు మాత్రమే గ్రంథాలయం ఓపెన్ లో ఉంటుందని చెప్పారు. ఈ రెండు రోజులలో గ్రంథాలయాన్ని ప్రజలు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

# ఘనంగా మాజీ ఆర్థిక మంత్రి స్వర్గీయ పిడతల రంగారెడ్డి 34 వ వర్థంతి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖమంత్రి, రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్, మాజీశాసన మండలి చైర్మన్, స్వగీయకీ పిడతల రంగారెడ్డి 34 వ వర్థంతిని పురస్కరించుకొని ఆయన స్మారక మందిరం వద్ద శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ పోల్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలల సిబ్బంది పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మ శాంతి కై సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ పోల్ రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు రంగారెడ్డి విద్యా, వైద్య, వ్యవసాయం, రవాణా, ఆర్థిక, అనేక రంగాలలో ఆయన చేసే సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు . రాష్ట్ర రాజకీయాలలో శాసనసభ అధ్యక్షుడిగా శాసనమండలి చైర్మన్ గా ఒకేసారి రెండు సభలకు అధ్యక్షత వహించిన పిడతల రంగారెడ్డి వంటి రాజకీయ దురందరుడు దేశంలోనే బహు అరుదుగా కనిపిస్తారన్నారు రాష్ట్రము లో ఎన్నోపదవులు ఆయనను వరించాయి. ఆపదవులకే ఆయన వన్నె తెచ్చారని. నాడే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కి ఆయనే పునాదులు వేశారన్నారు. రంగారెడ్డి సేవ ల వలన గిద్దలూరు పేరు ప్రఖ్యాతలు దేశ సరి హద్దులు దాటాయన్నారు. రంగారెడ్డి అనంతరం గిద్దలూరు నుండి మంత్రి వర్గంలో ఎవరికి చోటు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడతల కుటుంబ సభ్యులు ,కుటుంబ అభిమానులు శ్రేయోభిలాషులు, శ్రీ వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆర్ పోలి రెడ్డి, ఎం మురళీకృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

### - ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.శ్రీధర్ బాబు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 01**

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు, మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ కె.శ్రీధర్ బాబు అన్నారు. డాక్టర్స్ డే ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు రామ్ నగర్ లోని భాష్యం హైస్కూల్ లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ బాబు విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానం గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత ఇటువంటి విషయాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం అన్నారు. నేటి సమాజంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని, అత్యవసర సమయాలలో సీపీఆర్ చేయడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చున్నారు. యువత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఒంగోలు రామ్ నగర్ భాష్యం హైస్కూల్ ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలితో ఇటీవల కాలంలో యువత ఎక్కువగా గుండె జబ్బుల బారిన పడుతున్నారన్నారు. గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ విద్యార్దులకు వివరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ కె.రవళి పాల్గొని విద్యార్దులకు ఎంతో విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చారన్నారు. అలాగే, డాక్టర్స్ డే సందర్భంగా రామ్ నగర్ భాష్యం లిటిల్ ఛాంప్స్ పాఠశాలలో కూడా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గాంధీ డెంటల్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ పరిమళలు విద్యార్దులకు దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జోనల్ ఇన్ చార్జ శ్రీ కృష్ణ గణేష్, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపల్, జెడ్ సీఓ సుశీల, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా లక్ష్మణ్



**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 1**

ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేశారు. ఈసొసైటీకి నియోజకవర్గ అధ్యక్షునిగా చేదురి లక్ష్మయ్య బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంలో పుల్లలచెరువు మండల పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా బడిపాటి లక్ష్మణ్‌ను నియమించారు. ఆయనకు పాస్టర్ రావూరి ఆనందరావు, బందెల కృపారావు, బందెల పేతురు, వీరదాసు సామేలు, బంక అబ్రహము, బందెల శ్రీనివాస్, గాడి కొయ్య మరియదాసు అభినందనలు తెలిపారు.

# వైద్యులకు సన్మానం







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జిలో జూలై 1**

డాక్టర్స్ డే సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ప్రముఖ వైద్యులను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ టివి రామకృష్ణారావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడంలో డాక్టర్ల సహకారం ఎంతో ఉందన్నారు. ప్రజలు డాక్టర్లను సంప్రదించడం ద్వారా డాక్టర్ల సలహాలను పాటించడం ద్వారా తమ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. కరోనా సమయంలో డాక్టర్లు నిర్వహించిన పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామకృష్ణారావు, ట్రెజరర్ బివి రంగయ్య, డైరెక్టర్ ఏవి నారాయణరెడ్డి, సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జోరుగా సంక్షేమం..అభివృద్ధి

### 13 వ వార్డులో ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల









**మార్కాపురం ఆర్.సి ఇన్ఛార్జి పెన్ పవర్ జూలై 1**

ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం తలుపు తట్టి మరి అవ్వ, తాతలకు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయడంపై లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పట్టణంలోని 13వ వార్డులో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ప్రతినెల 1వ తేదీ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వృద్ధాప్య పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పేదలకు అందిస్తున్నారని చెప్పారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్యే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్పు కోసం వస్తే కుటుంబం నియంత్రణ చేశారు

### ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల తీరుపై కుటుంబం సభ్యుల ఆగ్రహం

### డాక్టర్స్ డే రోజు యర్రగొండపాలెంలో జరిగిన సంఘటన



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 1**



నవమాసాలు కడుపున మోసిన పండంటి బిడ్డడి ప్రసావానికి ప్రభుత్వ వైద్యాశాల కు వస్తే, కాన్పు చేసి భర్త అంగీకారం లేకుండానే కుటుంబ నియంత్రణ చేయడంతో గందరగోళం నెలకొంది.కాన్పుకు వచ్చిన రిబ్కా అనే మహిళకు కుటుంబ సభ్యులకు చెప్పకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు వైద్యులు.దింతో కుటుంబ సభ్యులు యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాల వద్ద ఆందోళనకు దిగారు.మేము వద్దు అని చెప్పిన కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారని భర్త అమోస్ ఆవేదన వ్యక్తం చేసాడు. యర్రగొండపాలెం మండలం నర్సాయిపాలెం గ్రామానికి చెందిన రిబ్కా అనే మహిళ పురిటినొప్పుల రావడంతో భర్త అమోస్ యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చాడు,గర్భిణీ అయిన రిబ్కా ను పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ ద్వారా డెలివరీ చేయాలని కుటుంబ సభ్యుల సంతకాలు తీసుకొని ఆపరేషన్ చేశారు.సిజేరియన్ ద్వారా రిబ్కా ఆడబిడ్డకు జన్మనిచ్చింది.అయితే నర్సులు వచ్చి అమ్మాయికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయాలి అని అడగడంతో ఆపరేషన్ వద్దు అని చెప్పానని తన అంగీకారం లేకుండా,వైద్యులు తన భార్య రిబ్కా కు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారని అగ్రహం వ్యక్తం చేసాడు.తన భార్యకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన వైద్యులు, సిబ్బంది పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భర్త అమోస్ డిమాండ్ చేసాడు.ఈ విషయం పైవైద్యులు మాత్రం మేము కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వారి కుటుంబ సభ్యులకు చెప్పి, వారి ఆమోదంతోనే చేశామని తెలిపారు. డాక్టర్స్ డే రోజున ప్రభుత్వ వైద్యాశాలలో ఈ సంఘటన జరగడం చర్చంశంగా మారింది.

## వెంకయ్య నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చల్లా శ్రీనివాసరావు



**కందుకూరు పెన్ పవర్, జూలై 1:**
భారత మాజీ ఉపరాష్ట్రపతి, ప్రఖ్యాత వక్త, అపర రాజకీయ దురంధరుడు, వ్యూహాత్మక రాజకీయాలలో కాకలు తీరిన దిగ్గజ నాయకుడు, ముప్పవరపు వెంకయ్య నాయుడు జన్మదినం సందర్భంగా ప్రకాశం జిల్లా పూర్వ డెయిరీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాలువా కప్పి, పుష్పగుచ్ఛమంద చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు అంశాలను చల్లాతో ఆత్మీయంగా చర్చించారు.

## ఏఐఐఈఏ వారోత్సవాలు ప్రారంభం



**కందుకూరు పెన్ పవర్, జూలై 1**
జీవిత బీమా పాలసీదారుల ప్రయోజనాలే ముఖ్యమని ఏఐఐఈఏ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కందుకూరు జీవిత బీమా కార్యాలయంలో మంగళవారం ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారోత్సవాల కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా యూనియన్ జండాను ఆవిష్కరించారు. యూనియన్ స్థాపించి 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. ఐసీఈయూ అధ్యక్షులు షేక్ షబ్బీర్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఎల్ఐసి ఆవిర్భావంలో, ఎదుగుదలలో యూనియన్ పాత్రను వివరించారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు జరపడానికి నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా బ్రాంచ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు, డ్రాయింగ్ కాంపిటేషన్, మానసిక వికలాంగ పిల్లల పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచడం, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ జనార్ధన్ , బ్రాంచి కార్యదర్శి పి విష్ణువర్ధన్ రెడ్డి, యూనియన్ సభ్యులు, క్లాస్ వన్ అధికారులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, పాలసీదారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 01**
ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కు తాము అండగా ఉంటామని అపెక్స్ స్కూల్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కె. శివకోటిరెడ్డి అన్నారు. సంఘంలోని జర్నలిస్టు పిల్లలకు మంగళవారం ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేశారు. స్థానిక సుజాత నగరంలోని స్కూల్ ఆవరణలో సంఘం అధ్యక్షులు గేరా అజయ్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శివకోటిరెడ్డి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వేసుపోగు కోటయ్య, సర్వేశ్వరరావు, ఒంగోలు వసంతకుమార్, అంగలకుర్తి ప్రసాద్, సునీల్, బుజ్జి, అఫెక్స్ హైస్కూల్ ఏవో ఎస్.కే. జిలానీ భాష, డిజిటల్ అడ్మిన్ కె. శివారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

### ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి













**కందుకూరు పెన్ పవర్, జూలై1**
సంక్షోభంలోను ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరిగ్గా లేకపోయినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెలా 1వ తేదీన కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 25 వ వార్డు కేసరగుంట కాలనీలో లబ్దిదారులకు ఇంటివద్దనే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పింఛన్లు పార్టీ నాయకులు, అధికారులు తో పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశాడు. రూ.1000 పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టింది.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో రూ.1000 పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందని తెలిపారు.ప్రతి నెల 1వ తేదీనే వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.15 వేలు పంపిణీ చేస్తూ..దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతిపెద్ద సంక్షేమ రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ నిలిచిందని సగర్వంగా తెలియజేశారు. ఇది పేదల ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోని పలు సమస్యలను ప్రజల ఎమ్మెల్యే దృష్టి తీసుకొని రాగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముందుగా ఈ పెన్షన్ల కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి వార్డు నాయకులు ఉప్పుటూరి విష్ణు, యడ్లపల్లి సుబ్బారావు, ఉన్నం కొండలరావు శాలువాలు బొకెలతో ఘన స్వాగతం పలకగా, ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు ఉప్పుటూరి విష్ణు, పార్టీ నాయకులు వడ్లమూడి సురేష్, ఉప్పుటూరి శ్రీనివాసరావు, యడ్లపల్లి సుబ్బారావు, ముచ్చు శ్రీనివాసరావు, సోమినేని రవీంద్ర, పొడపాటి మహేష్, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, మేడ మల్లికార్జున, సవిడి బోయిన వెంకటకృష్ణ, ముప్పవరపు వేణు, వడ్డెళ్ళ రవిచంద్ర, కల్లూరి శైలజ, ద్రాక్షాయని, కంసాని మయూరి, వార్డు నాయకులు పొన్నగంటి వెంకటరావు, దామా రాంబాబు, ఉన్నం కొండలరావు, శ్రీరామ్ మూర్తి, మచ్చ ప్రసాదు, చుండూరు శ్రీను, దివి శ్రీనివాసులు మర్రిపూడి సింగయ్య, మర్రిపూడి మల్లికార్జున, తానికొండ రమణయ్య, ఉన్నం పాండురంగారావు, షేక్ శ్రీనివాసులు, మల్లవరపు సీత, పద్మ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తాటిచెర్ల పంచాయతీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

*గ్రామ సచివాలయుల ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన బోనేని.*

*గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలంటూ లబ్ధిదారులకు విజ్ఞప్తి*





**కొమరోలు పెన్ పవర్ జూలై 1**
కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామపంచాయతీ లోని గ్రామాలలో మంగళవారం నిర్వహించిన సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు . మంగళవారం ఉదయం 7 గంటల నుంచి తాటిచెర్ల పంచాయతీలోని తాటిచెర్ల, తాటిచెర్ల మోటు, హసనాపురం ,ముత్తరాసుపల్లి, నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల ఉద్యోగులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ,రాష్ట్ర అభివృద్ధికి పెద్ద పీట వేసి సుపరిపాలన అందిస్తున్నదని పేర్కొన్నారు .ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ దశలవారీగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధికి ,ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన నాయకత్వంలో గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి చెంది ఆదర్శ నియోజకవర్గంగా పేరు ప్రఖ్యాతులు గడిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు .ఆ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులతో పాటు తాటిచెర్ల పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీలో నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూలై 1**
చంద్రశేఖరపురం కరెంటు ఆఫీస్ పరిధిలో ఉన్నటువంటి లెవెన్ కె.వి అరివేముల ఫీడర్ రేపు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నము 1 గంటల వరకు లైన్ మరమ్మత్తులు అలాగే లైన్ వెంట ఉన్నటువంటి చెట్లను తొలగించు కార్యక్రమం చేపడుతున్నట్లు కావున ముండ్లపాడు, దర్శి తిమ్మక్క పల్లి, చింతలపాలెం, జంగం వారి పల్లి , అరివేముల , చెర్లోపల్లి , ఏకు నాంపురం తుమ్మకుంట గ్రామాలకు రేపు ఉదయం 8 నుంచి 1:00 వరకు విద్యుత్ కు నిలుపుదల చేయడం జరుగుతుందని ఈ గ్రామాల ప్రజలందరూ విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూలై 1**
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్స్ కార్యక్రమం నకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కొవిలంపాడులో టిడిపి నాయకులు పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు కొవిలంపాడు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి గడపగడపకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హరీష్ , నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణస్వామి దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, ఆమడసాని కేశవరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య,వాడకొప్పుల సత్యం,చావా వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

# ముత్తుముల సంజీవరెడ్డి, కూటమి పార్టీల నేతలు

### గ్రామ సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన నేతలు.

### కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన నాయకులు









**కొమరోలు పెన్ పవర్ జులై 1.**

ప్రభుత్వం మంజూరు చేసిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం గ్రామ సచివాల ఉద్యోగులతో కలిసి మండలంలోని కూటమి పార్టీల నేతలు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కొమరోలులో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి తోపాటు పలువురు కూటమి పార్టీల నేతలు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ చేశారు. ఆ సందర్భంగా సంజీవరెడ్డి తో పాటు పలువురు నేతలు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక పెన్షన్లను గణనీయంగా పెంచిందని అన్నారు. గత ప్రభుత్వం వృద్ధులు , వితంతువులకు, వికలాంగులకు నెలకు 3,000 చొప్పున పెన్షన్లు పంపిణీ చేసేదని, అయితే రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక పెన్షన్లను భారీగా పెంచారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నెలకు 4000 రూపాయలు చొప్పున, వికలాంగులకు 6000 రూపాయలు చొప్పున, దీర్ఘ కాలిక జబ్బులతో బాధపడుతూ మంచాలకు పరిమితమై ఉన్న రోగులకు నెలకు 15వేల రూపాయలు చొప్పున పెన్షన్లు మంజూరు చేశారన్నారు. అంతేకాక అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం ,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నారని, అందువలన ప్రజలు కూడా తమవంతుగా రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు, సంపూర్ణ మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆ కార్యక్రమంలో కొమరోలు 1 విఆర్ఓ ఎం పాండు , కొమరోలు 2 విఆర్ఓ హనీషా ,కొమరోలు గ్రామ సచివాలయం 1 సిబ్బంది, కొమరోలు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి పాత కోట బ్రహ్మానంద రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు వడ్డీ వెంకట్రామిరెడ్డి ,తో పాటు పలువురు కూటమి పార్టీల నేతలు, టిడిపి యువ నాయకులు బిన్నీ భాష , పలువురు నేతలు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం ఏడు గంటలకే తమ ఇంటికి వచ్చి సామాజిక పెన్షన్లను పంపిణీ చేసిన గ్రామ సచివాలయాల ఉద్యోగులకు ముత్తుముల సంజీవరెడ్డి తదితర కూటమి పార్టీలనేతలు, కార్యకర్తలకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.

## చెరువుల్లో పూడిక తీత

### రైతుల పొలాలకు బాలవికాస సంఘం సహకారంతో ఉచితంగా రైతుల పొలాలకు తొలకం




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

రాచర్ల మండలంలోని పాలకవీడు పంచాయతీ లోని గంగమ్మ చెరువు, పాలకవీడు చెరువుల లో రైతు వికాస సంఘం తరపున చెరువుల పూడిక తీసి వేత కార్యక్రమం చేపట్టారు .రెండు చెరువుల నుండి తీసిన 9,700 ట్రాక్టర్ల పూడిక మట్టిని అనుమలవీడు, పాలకవీడు, ఓబుళరెడ్డి పల్లె గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు బాల వికాస సంఘం సహకారంతో రైతులకు ఉచితంగా తోలారు.దీని వల్ల రైతుల పంట పొలాల్లో భూసారం పెరుగుతుందని,పంట దిగుబడి పెరిగి అధిక లాభాలు వస్తాయన్నారు .పూడిక మట్టి తరలించడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు రెండు చెరువుల కట్ట మీద ఉన్న చిల్ల చెట్లను తొలగించి చెరువుల కట్టమీద మొరస తోలి చెరువు కట్టలను చదును చేసి బలిష్టంగా చేస్తున్నారు అనుమలవీడు, పాలకవీడు, ఓబుళరెడ్డి పల్లె గ్రామాల రైతులు, రైతు వికాస సంఘం ప్రోగ్రాం మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి కీ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఏడాది ఇలాంటి కార్యక్రమాలు మరిన్నిచేయాలి అని రైతులు కోరుచున్నారు.

## మద్యం తాగి లారీ నడిపిన డ్రైవర్‌కు జరిమానా జైలు శిక్ష




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 1**

కంభం మండలంలో మద్యం తాగి లారీ నడిపిన లారీ డ్రైవర్ కు గిద్దలూరు కోర్టు జరిమానా జైలు శిక్ష విధించింది. లారీ డ్రైవర్ కు రూ.10 వేలు జరిమానా 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ మంగళవారం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి భరత్ చంద్ర తీర్పించారు. జరిమానా చెల్లించని ఎడల మరో 20 రోజులు లారీ డ్రైవర్ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## ఫింగర్ ప్రింట్ ఎస్ఐగా శివ సుబ్రహ్మణ్యం




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 1**

ఫింగర్ ప్రింట్ విభాగానికి ఎస్సైగా మంగళగిరి ఫింగర్ ప్రింట్ విభాగం నుండి సిహెచ్ సుబ్రమణ్యం ఒంగోలుకు బదిలీ అయ్యారు. మంగళవారం ఫింగర్ ప్రింట్ విభాగంలో రిపోర్ట్ అనంతరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## కందుకూరు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం




**కందుకూరు పెన్ పవర్, జూలై 1**

పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్డు లోని హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున ని సన్మానించి మొక్కని అందజేశారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మొట్టమొదటి డాక్టర్ బీసీ రాయ్ జయంతి సందర్భంగా ఆయన గుర్తుగా డాక్టర్స్ డే ని జరుపుకుంటున్నామని అన్నారు. కరోనా సమయములో తమ ప్రాణాలకు తెగించి ఎంతోమంది ప్రజలను కాపాడిన డాక్టర్ దేవుళ్లకు ధన్యవాదాలు. సమాజంలో నిరంతరం ప్రజలకు సేవలు చేస్తున్న డాక్టర్ లందరికీ వాసవి క్లబ్ తరపున డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సేవలు అందిస్తున్న వాసవి క్లబ్స్ వారిని డాక్టర్ మల్లికార్జున రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధం శెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, ట్రెజరరీ తటవర్తి బీబీ జానమ్మ,జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేద్దాం

### శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 1**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్లు ఇన్చార్జిలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి నగదు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీలలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు.అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామ, వార్డ్ అధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్లు తమ తమ పరిధిలోని బూత్ లకు వెళ్లి పాంప్లెట్లను ప్రతి కుటుంబానికి ఇచ్చి తొలి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించాలని సూచించారు.వీటిని ఆయా యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు, గ్రామాలలో ప్రతి కుటుంబాన్ని సంప్రదించి వారి ఫోటోలను మై టీడీపీ యాప్ లో ఇన్స్టాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూలై 1**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు మంగళవారం నాడు పొదిలి, శివారు గ్రామమైన కాటూరి వారి పాలెం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరి పి, రైతులకు పంటల సాగు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలను తీసుకోవాలని ఆయన సూచించారు పంట సాగు పత్రాలు పొందడం వల్ల ప్రభుత్వం నుండి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందన్నారు ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికులు బిక్షాటన

### జీతాలు పెంచాలని సిఐటియు డిమాండ్




**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 1**

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగ కార్మికులు తమ సమస్యలపై నాలుగో రోజు కూడా నిరసన కొనసాగిస్తున్నారు. మంగళవారం వారు వినూత్నంగా బిక్షాటన చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జీతాలు పెంచకపోతే బిక్షమెత్తుకొని బతకాల్సిన పరిస్థితి వస్తుంది అంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిక్షం అడుగుతూ నిరసన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రస్తుతం వారికి తెరవేలు 13 వేలు మాత్రమే జీతం ఇస్తున్నారని, ఈ జీతంతో మార్కాపురంలో జీవనం కొనసాగించడం అసాధ్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు అద్దె, పిల్లల ఫీజులు, నిత్యావసర ఖర్చులతో జీవితం దివాలా తీయిస్తోంది అంటూ కార్మికులు వాపోయారు.అలాగే, తమ పేర్లు ఆప్కో జాబితాలో ఉండటంతో ప్రభుత్వ పథకాల లబ్ధి నుండి విరమించారని, ఎన్నో సంక్షేమ పథకాలు తమకు అందటం లేదని ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగానే తామూ పనిచేస్తున్నామని, ఇద్దరికీ సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతోంది. కార్మికులు హెచ్చరిస్తూ జూలై 4వ తారీఖు లోపు వారి సమస్యలు పరిష్కరించకపోతే మార్కాపురం పట్టణానికి మంచినీటి సరఫరా నిలిపివేస్తాం అని స్పష్టం చేశారు.ప్రభుత్వం, మున్సిపాలిటీ అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.




## జిల్లాలో క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేయాలి

### అధికారులకు మంత్రి డా.డోలా ఆదేశం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూలై 01**

ప్రకాశం జిల్లాలో క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నా యుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా డ్వామా, మత్స్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో కొత్తగా 59 క్యాపిటివ్ ఫిష్ సీడ్ నర్సరీలు ఏర్పాటుకు ఆదేశాలిచ్చారని తెలిపారు. సముద్ర తీరంలోని మత్స్యకారులకు సబ్సిడీపై పడవలు, వలలు అందజేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా ఆక్వా కల్చర్, మెరైన్ ఇన్ ల్యాండ్ సెక్టార్ల లో వృద్ధి రేటు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డ్వామా పీడీ, మత్స్యశాఖ జేడీ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యం


# అప్రమత్తతే పరిష్కారం

**రోజురోజుకూ తీవ్రమవుతున్న డిజిటల్ మోసాలు**

**ఏటా పెరుగుతున్న కేసులు -రూ.లక్షల మొత్తంలో కోల్పోతున్న బాధితులు**

**అత్యాశకు వెళ్లొద్దు.. అప్రమత్తంగా ఉండాలి : సైబర్ నిపుణులు**






**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జులై 1**

దేశంలో సైబర్ నేరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తమ పాలనలో ఆన్‌లైన్ లావాదేవీలు పెరిగాయి పారదర్శకతకు ఇది అద్దం పడుతున్నదని మోడీ సర్కారు చెప్పుకుంటున్నది. ప్రపంచంలోనే అత్యధిక ఆన్‌లైన్ లావాదేవీలు జరిగిన దేశంగా భారత్ ఉన్నదని ఊదరగొడుతున్నది. అయితే, ఈ ఆన్‌లైన్ లావాదేవీల కారణంగా ఎంతో మంది ప్రజలు సైబర్ నేరాల బాధితులుగా మిగిలిపోతున్నారు. జీవితాంతం కష్టపడి దాచుకున్న డబ్బునంతా సైబర్ నేరగాళ్ల మోసంతో క్షణాల్లో కోల్పోతున్నారు. హర్యానాకు చెందిన ఒక బాధితురాలు జీవిత కాలమంతా కష్టపడి పోగు చేసుకున్న డబ్బును ఇటీవల క్షణాల్లో కోల్పోయింది. 2024లో మొత్తం రూ.1935 కోట్ల విలువైన 1.23 లక్షల సైబర్ కేసులలో ఇదీ ఒకటి. ఇది 2022లో నమోదైన డిజిటల్ అరెస్టుల సంఖ్యకు దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఇక్కడ స్కామర్లు బాధితులకు అత్యధిక డబ్బు ఆశ చూపటమో, ఇతర కేసులు మీ మీద నమోదయ్యాయని పోలీసు అధికారులుగానో, లేక కస్టమ్స్ అధికారులు గానో ఫోన్లు చేస్తారు. ఇందుకు వాట్సాప్, టెలిగ్రామ్‌లను విరివిగా వాడుతారు. దీంతో డబ్బు ఆశతోనో, పరువు పోతుందన్న భయంతోనే.. ఎలాంటి విషయాలూ తెలుసుకోకుండానే బాధితులు ముందడుగు వేస్తున్నారు. అయితే, ఈ అనాలోచిత చర్యలే వారిని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయని సైబర్ నిపుణులు చెప్తున్నారు. దేశవ్యాప్తంగా రాష్ట్ర పోలీసు, సైబర్ విభాగాలు నివేదించిన ధోరణులను ట్రాక్ చేస్తూ ఒక ఆంగ్ల వార్తా సంస్థ గురుగ్రామ్‌లోని 44 ఏండ్ల అడ్వర్టైజింగ్ ఎగ్జిక్యూటివ్‌కు సంబంధించిన ఒక కేసును పరిశీలించింది. ఈమె సైబర్ బాధితురాలు. ఆన్‌లైన్‌లో తన డబ్బును పోగొట్టుకున్నది. "మీలాంటి చదువుకున్న ఒక మహిళ సైబర్ బాధితుల మాటలను నమ్మి ఎలా తప్పు చేస్తున్నారు? అని దర్యాప్తు అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ అడుగుతున్నారు. ఇలాంటి సైబర్ మోసాల తర్వాత చాలా మంది అవమానం, అపరాధ భావనతో మౌనంగా ఉంటున్నారు. సైబర్ నిందితులపై ఫిర్యాదు చేయటంలో శ్రద్ధ చూపటం లేదు. దీనికి భయం, అవగాహనారాహిత్యం, సమయాభావం వంటి పరిస్థితులు తోడవుతున్నాయి. ఇది సైబర్ నేరస్థులకు అనుకూలంగా మారుతున్నది" అని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత, ఆమె 'తన జీవిత కాల పొదుపు డబ్బు'ను తిరిగి పొందటానికి అనేక తలుపులు తట్టింది. ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)కు కూడా లేఖ రాసింది. ఆమె కేసును ఇప్పుడు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఏర్పాటు చేసిన గురుగ్రామ్ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తు చేస్తున్నది. ఈ కేసుకు సంబంధించి సిట్ ఇప్పటి వరకు హైదరాబాద్‌లో ఒక సహకార బ్యాంకు డైరెక్టర్, ఆయన ఇద్దరు 'సహచరులు' సహా ముగ్గురిని అరెస్ట్ చేసి, సుమారు రూ.58 లక్షలు స్వాధీనం చేసుకున్నది. కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ సైబర్ మోసం విభాగం ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) కూడా సిట్‌ను అప్రమత్తం చేసింది. హైదరాబాద్‌లో దాని దర్యాప్తునకు సంబంధించి 11 మ్యూల్ ఖాతాలు 181 ఇతర ఫిర్యాదులలో కేంద్రంగా ఉన్నాయి. దర్యాప్తు అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం మూడు నెలల్లో ఈ 11 ఖాతాల ద్వారా మొత్తం రూ.21 కోట్లు మనీ లావాదేవీలు జరిగాయి. ఈ నిధులలో కొన్నింటిని క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేయటానికి ఉపయోగించినట్టు కొన్ని ఆధారాలు కూడా సూచిస్తున్నాయి.

**సైబర్ నేరాలు ఇలా..!**

దేశంలోని డిజిటల్ అరెస్టులు, సంబంధిత సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆధారంగా కేంద్ర హౌంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాజ్యసభలో ఇచ్చిన సమాచారం ప్రకారం.. 2022లో 39,925 ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ సైబర్ మోసపూరిత చర్యల్లో కోల్పోయిన నగదు విలువ రూ.91.14 కోట్లుగా ఉన్నది. ఇక 2023లో 60,676 ఘటనలు నమోదు కాగా.. నగదు విలువ రూ.339.03 కోట్లుగా ఉన్నది. 2024లో ఘటనల సంఖ్య 1,23,672కు, అంటే రెండింతలకు పైగా పెరిగిపోయింది. కోల్పోయిన నగదు విలువ మొత్తం కూడా కిందటేడాదితో పోలిస్తే 6 రెట్లకు పైగా పెరిగింది. అది రూ.1935.51 కోట్లకు ఎగబాకింది. ఇది పెరుగుతున్న సైబర్ నేరాల పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. ఇక ఈ ఏడాది రూ.210.21 కోట్ల మేర మోసాలకు సంబంధించి 17,718 ఘటనలు నమోదయ్యాయి.

**బాధితులు 1930కి కాల్ చేయాలి**

సైబర్ దోపిడీకి గురైతే బాధితులు భయపడకూడదనీ, 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. బాధితులు గోల్డెన్ అవర్ వినియోగించుకొని మోసం జరిగిన గంటలోపు సైబర్ క్రైమ్ విభాగానికి కాని లేదా పోలీస్ స్టేషన్ లో గానీ లేదా 1930 కి కానీ ఫిర్యాదు చేస్తే మంచిదని చెప్తున్నారు. లావాదేవీలకు సంబంధించిన ఫోటోలు, ఇతర ఆధారాలు ఏవైనా ఉంటే సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే, అధికార యంత్రాంగాలు మనం కోల్పోయిన డబ్బును నిందితుల ఖాతాల నుంచి నిలుపుదల చేసి, రికవరీ చేసేందుకు ప్రక్రియ సులభతరమవుతుందని వివరిస్తున్నారు.

# పెన్ పవర్
## గుంటూరు | బాపట్ల | పల్నాడు

## అభివృద్ధి దిశగా కూటమి

# ప్రభుత్వం పయనిస్తుంది

**నియోజకవర్గ అభివృద్దే ముఖ్య లక్ష్యం**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తా**

**మునిసిపల్ ఎన్నికలు జరుపుతాము**

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూలై 1:**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ విలేకరులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన లో నియోజకవర్గ ప్రజలకి సూపరిపాలన అందించామన్నారు.సూపర్ సిక్స్ పథకాలు నాలుగు అమలు చేశామని, ఆగస్టు 15 నాటికి మహిళల ఉచిత బస్సు ప్రయాణం అందించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హత కలిగి నిరుపేదలైన మహిళలకు రూ. 1500 రూపాయలు ఆరో పథకం అయినా ఆడబిడ్డ నిధి త్వరలో అందజేస్తామని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు సంక్షేమా పథకాలు అమలు చేస్తామని తెలిపారు.కొత్త అప్పులు చేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే అమరావతి రాజదాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని చెప్పారు.మొదటి ఏడాదిలో నేర్చుకోవడమే సరిపోయింది, పాలనలో వెనుక బడ్డారని రానున్న నాలుగు సంవత్సరాలలో అద్భుత పాలన ప్రజలకి అందిస్తామన్నారు. గ్రామీణాభివృద్ధి, రహదారులు, దేవాదాయ, పర్యాటకంగా అభివృద్ధి మీద దృష్టి పెట్టానని, వేగంగా నిధులు తెచ్చి పనులు ప్రారంభించామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో నిధులు లేకుండా టెండర్లు పిలిచి ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో రోడ్లు, డ్రైనేజీ లు అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. 6 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావాలంటే మున్సిపల్ ఎలక్షన్స్ జరగాలని మునిసిపల్ కౌన్సిల్ ఏర్పాటు అయితేనే నిధులు రావడానికి అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో మున్సిపల్ ఎలక్షన్స్ జరగకుండా బాపట్ల రూరల్ పరిధిలో ఉన్న పంచాయతీలను కూడా మున్సిపాలిటీలో కలపాలని నేపథ్యంలో ఎలక్షన్స్ జరగకుండా ఆగిందన్నారు.గత ప్రభుత్వ తప్పిదాలతో ఎన్నికలు జరపడానికి సమయం పడుతుంది, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఎన్నికలు జరిపించి అభివృద్ధి దిశగా ముందుకు వెళతామని తెలిపారు.ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచించారు. బాపట్ల నియోజకవర్గ ప్రజల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకి తెలిపి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు.రైతు పక్షపాతిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని శాసన సభ్యులు ఎమ్మెల్యే వెగేశిన నరేంద్ర వర్మ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్ళించి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేసిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలం లో బాపట్ల పట్టణం, నియోజకవర్గం లోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## కార్యకర్తలకు పార్టీ కట్టుబడి ఉంటుంది : ఎమ్మెల్యే జూలకంటి



**ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే**

**పెన్ పవర్ కారంపూడి జూలై 1:**

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కారంపూడి మండలం, నరమాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మదరాజు రవికుమార్ మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న రవికుమార్ కుటుంబ సభ్యులకు మంగళవారం కారంపూడి లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి ప్రమాద భీమా రూ. 5 లక్షల నగదు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టాలను ఎరిగి, నిత్యం వారి అభ్యున్నతి కోసం పార్టీ అధినేత చంద్రబాబు పరితపిస్తూ ఉంటారని అయన అని అన్నారు. . పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను ఆపత్కాలంలో భీమా ద్వారా ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కొల్పొయిన కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా కొంతమేరకు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు జనసురక్ష పథకం..

**ఎంపీడీఓ శ్రీనివాసరావు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 1**

ఖాతాదారులు గా ఉన్న వారికి, నూతనం గా చేరే వారికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం మీకు మీ కుటుంబానికి ఆర్థిక పరమైన భద్రత ఇస్తుంది అని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం లోని యూనియన్ బ్యాంక్ ఆవరణ లో ఎల్డిఎం శివ కృష్ణ అధ్యక్షతన, మేనేజర్ కె మానస ఆధ్వర్యం లో జనసురక్ష పథకం పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ డి ఎమ్ శివ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనసురక్ష పథకం లో 18 నుండి 70 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ ఎస్ బి వై అనే పథకం రూ 20 కె ప్రమాద బీమా అందిస్తున్నారు అని,18 నుండి 50 సంవత్సరాల వయసు వారికి పి ఎమ్ జె జె బి వై అనే పథకం రూ 436 కు సహజ మరణం బీమా అందిస్తుంది అన్నారు. బ్యాంక్ లో ఖాతా లేని ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఖాతా ఏర్పర్చు కోవాలన్నారు. అదే విధం గా 18 నుండి 40 సంవత్సరాల వయసు వారికి అటల్ పెన్షన్ యోజన పథకం ఉంది అని ఈ పథకం లో



60 సంవత్సరాల తరవాత పెన్షన్ రూపంలో నగదు అందుతుంది అన్నారు. మేనేజర్ మానస మాట్లాడుతూ ఖాతాలు ఎల్లవేళలా సక్రమంగా పని చేయాలి అంటే ఎల్లపుడు ఖాతాని వాడుతూనే ఉండాలి అని ఆగిపోయిన ఖాతాలకు సి కె వై సి,రి కె వై సి ఎప్పటికప్పుడు చేయించు కోవాలన్నారు, వాటి వలన మీ ఖాతాలో నగదు సైబర్ మోసాలకు గురి కాకుండా కొంత వరకు జాగ్రత పడవచ్చు అన్నారు. 10 ఏళ్ల పైన ఖాతా వాడక పోతే ఆ ఖాతా లోని నగదు డెఫ్ ఖాతా గా మరి నగదు ఆర్బీఐ కి ఖాతా కు జమ



అవుతుంది అన్నారు. అటువంటి ఖాతాలను సరైన పత్రాలు బ్యాంక్ నందు పొందుపరిచి తిరిగి వాటిని మరల పునరుద్దరణ చేసుకోవచ్చు అన్నారు, అంతే కాకుండా ఆ నగదు కూడా ఖాతాలోకి వస్తాయి అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలిత కుమారి, ఎల్డిఎం శివ కృష్ణ, ఆర్సెటి డైరెక్టర్ బెనర్జీ, మేనేజర్ కె మానస, యూనియన్ బ్యాంక్ సిబ్బంది అనీషా, భాను, శ్రీనివాసరావు, జగదీష్, గోపి, స్రవంతి, సందీప్, ప్రసాద్, సి ఎఫ్ ఎల్ సిబ్బంది మహేంద్ర, మమత, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే ఎందుకు జరుపుకుంటారంటే

## డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు



**పెన్ పవర్, గుంటూరు, జూలె. 1**

డాక్టర్స్ డే వెనుక చరిత్ర ఇదే.. వైద్యో నారాయణ హరి.. అంటే వైద్యులు దేవుళ్ళతో సమానం. ఇది అక్షర సత్యం. అందరికీ ఆరోగ్యం ముఖ్యం. అనారోగ్యపాలైన వారిని ఆరోగ్యంగా మార్చడం వైద్యుల విధి. ఎంతటి భయంకరమైన వ్యాధుల్లో నుంచైనా బయటికి తీసి ప్రాణాలు కాపాడతారు. మరణానికి చేరువైన వారిని తిరిగి పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేస్తారు వైద్యులు. అలాంటి వైద్యులు నిజంగా ఆ దేవుడితోనే సమానం.. డాక్టర్స్ డే సందర్భంగా కొన్ని ముఖ్య విషయాలు తెలుసు కుందాం. వైద్య సేవలు ఎంతో గొప్పవి సమాజంలో వైద్యులకి ప్రత్యేక గుర్తింపు అమ్మ మనకి జన్మనిస్తే.. ఏవైనా ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి డాక్టర్స్ మనకి పునర్జన్మని ఇస్తారు. అలాంటి వైద్యులు మన జీవితాల్లో చాలా ముఖ్యం. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడతారు వైద్యులు. అందుకే వారికి సంఘంలో ఎక్కువ గౌరవం ఉంటుంది. మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ పేషెంట్స్ ప్రాణాలను కాపాడారు వైద్యులు. సాధారణంగా ఓ రోగం తగ్గాలంటే మందులు అవసరం.. కానీ దాని నుంచి పూర్తిగా కోలుకోవాలంటే వైద్యుల సహకారం అవసరం. వారిచ్చే ధైర్యంతోనే పేషెంట్స్ త్వరగా ఆరోగ్య సమస్యల నుంచి బయట పడతారు. పేషెంట్స్ సమస్యల్ని దూరం చేసే డాక్టర్స్ మనం ఆరోగ్య సమస్యల గురించి బాధపడుతుంటాం. దీని గురించి ఎన్నో ఆలోచిస్తాం. ఇలాంటి సమయంలో వైద్యులు మనకి ధైర్యం చెప్పడమే కాకుండా ఆ సమస్యల నుంచి బయటపడేలా చేస్తారు. ఇందుకోసం మనం ముందుగా మన సమస్య ఏంటి.. అనేది పూర్తిగా డాక్టర్స్‌కి చెప్పాల్సి ఉంటుంది. మరో ముఖ్య విసయం ఏంటంటే డాక్టర్స్ దగ్గర ఎప్పుడు కూడా అబద్ధం చెప్పకూడదు. దీని వల్ల మన అనారోగ్యాన్ని మనమే తెచ్చుకున్నవారవుతాం. ఆరోగ్యానికి సంబంధించిన ఎలాంటి విషయాలనైనా వైద్యులకి చెప్పాల్సి ఉంటుంది.



దీని వల్ల వారు సరైన చికిత్స చేసి మనల్ని ఆ సమస్యల నుంచి బయటపడేస్తారు. చాలా మంది వైద్యులు ఎంతో చదివి కూడా మరెంతో జ్ఞానాన్ని సంపాదించి పేదవారికి వైద్యం చేసేవారు ఉన్నారు. ఉచితంగానే వైద్యం చేసి వారి ప్రాణాలను కాపాడతారు. ఇలాంటి వైద్యులంతా మానవ రూపంలోని దేవుళ్ళే. మహమ్మారి సమయంలో ఇలాంటి వైద్యులెందరో వేలాది ప్రాణాలను కాపాడారనే చెప్పొచ్చు. డాక్టర్స్ డే ప్రతి సంవత్సరం జూలై 1న జరుపుకుంటారు. దీనిని మొదటగా 1991న జరుపుకున్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజుని జరుపుకుంటారు. మరి ఇలా ఎందుకు జరుపుకుంటారో ఇప్పుడు చూద్దాం. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌కి గౌరవార్థం ఈ రోజుని జరుపుకుంటారు. ఆయన 1882 జూలై 1న జన్మించి 1962 జూలై 1 న మరణించారు. డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ తన సర్వీసుల్లో ఎంతో మంది పేదవారికి ఉచితంగా వైద్యం చేసేవారు. ఆయన చేసిన సేవలకు గానూ ఆయన పుట్టిన రోజున ఈ రోజున జరపు కుంటారు. ఆయన చేసిన సేవలకు గాను భారత్ రత్న లభించింది డాక్టర్ డే శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు అధ్యక్షులు జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య అధ్యక్షులు గ్రామీణ వైద్యుల నేషనల్ పార్టీ.